# 1సమూయేలు 2వ అధ్యాయము

1 మరియు హన్నా విజ్ఞాపనచేసి యీలాగనెను –నా హృదయము యెహోవాయందు సంతోషించుచున్నది
యెహోవాయందు నాకు మహాబలము కలిగెను నీ వలని రక్షణను బట్టి సంతోషించుచున్నానునా విరోధుల మీద
నేను అతిశయ పడుదును 2 యెహోవావంటి పరిశుద్ధ దేవుడు ఒకడును లేడునీవు తప్ప మరి ఏ దేవుడును లేడు
మన దేవునివంటి ఆశ్రయదుర్గమేదియు లేదు 3 యెహోవా అనంతజ్ఞానియందు దేవుడు ఆయనే క్రియలను
పరీక్షించువాడు ఇకను అంత గర్వముగా మాటలాడకుడి గర్వపుమాటలు మీ నోట రానియ్యకుడి. 4 ప్రఖ్యాతినొందిన
విలుకాండ్రు ఓడిపోవుదురుతొట్రిల్లినవారు బలము ధరించుదురు. 5 తృప్తిగా భుజించినవారు అన్నము కావలెనని
కూలికి పోవుదురు ఆకలిగొనినవారు ఆకలితీర తిందురు. గొడ్రాలు ఏడుగురు పిల్లలను కనును. అనేకమైన పిల్లలను
కనినది కృశించి పోవును. 6 జనులను సజీవులనుగాను మృతులనుగాను చేయువాడు యెహోవాయే పాతాళమునకు
పంపుచు అందులోనుండి రప్పించుచుండువాడు ఆయనే. 7 యెహోవా దారిద్ర్యమును ఐశ్వర్యమును కలుగజేయువాడు
క్రుంగజేయువాడును లేవనెత్తువాడును ఆయనే. 8 దరిద్రులను అధికారులతో కూర్చుండబెట్టుటకునుమహిమగల
సింహాసనమును స్వతంత్రింపజేయుటకునువారిని మంటిలోనుండి యెత్తువాడు ఆయనేలేమిగలవారిని
పెంటకుప్పమీది నుండి లేవనెత్తువాడు ఆయనే. భూమియొక్క స్తంభములు యెహోవా వశము,లోకమును వాటిమీద
ఆయన నిలిపియున్నాడు. 9 తన భక్తుల పాదములు తొట్రిల్లకుండ ఆయన వారిని కాపాడును దుర్మార్గులు
అంధకారమందు మాటు మణుగుదురుబలముచేత ఎవడును జయము నొందడు. 10 యెహోవాతో వాదించువారు
నాశనమగుదురుపరమండలములోనుండి ఆయన వారిపైన యురుముువలె గర్జించును. లోకపు సరిహద్దులలోగా
నుండువారికి ఆయన తీర్పు తీర్చును తాను నియమించినరాజునకు ఆయన బలమిచ్చునుఆను అభిషేకించినవానికి
అధికబలము కలుగజేయును. 11 తరువాత ఎల్కానా రామాలోని తన యింటికి వెళ్లి పోయెను; అయితే ఆ
బాలుడు యాజకుడైన ఏలీ యెదుట యెహోవాకు పరిచర్య చేయుచుండెను. 12 ఏలీ కుమారులు యెహోవాను
ఎరుగనివారై మిక్కిలి దుర్మార్గులైయుండిరి. 13 జనుల విషయమై యాజకులు చేయుచు వచ్చిన పని యేమనగా,
ఎవడైన బలిపశువును వధించిన మీదట మాంసము ఉడుకుచుండగా యాజకుని వారు మూడు ముండ్లుగల
కొంకిని తీసికొనివచ్చి 14 బొరుసులో గాని తపేలలోగాని గూనలోగాని కుండలోగాని అది గుచ్చినపుడు ఆ
కొంకిచేత బయటకు వచ్చినదంతయు యాజకుడు తనకొరకు తీసికొనును. షిలోహుకు వచ్చు ఇశ్రాయేలీయులందరికిని
వీరు ఈలాగున చేయుచు వచ్చిరి. 15 ఇదియుగాక వారు క్రొవ్వును దహింపక మునుపు యాజకుని పనివాడు
వచ్చి బలిపశువునున వధించువానితో – యాజకునికి వండించుటకై మాంసమిమ్ము, ఉడకబెట్టిన మాంసము
అతడు నీ యొద్ద తీసికొనడు, పచ్చి మాంసమే కావలెను అని చెప్పుచువచ్చెను. 16 – ఈ క్షణమందే వారు
క్రొవ్వును దహింతురు, తరువాత నీ మనస్సు వచ్చినంతమట్టుకు తీసికొనవచ్చునని వానితో ఆ మనిషి చెప్పిన
యెడల వాడు – ఆలాగువద్దు ఇప్పుడే యియ్యవలెను, లేని యెడల బలవంతముచేత తీసికొందునననును. 17
అందువలన జనులు యెహోవాకు నైవేద్యము చేయుటయందు అసహ్య పడుటకు ఆ యౌవనులు కారణమైరి,

గనుక వారి పాపము యెహోవా సన్నిధిని బహు గొప్పదాయెను. 18 బాలుడైన సమూయేలు నారతో నేయబడిన
ఏఫోదు ధరించుకొని యెహోవాకు పరిచర్యచేయుచుండెను. 19 వాని తల్లి వానికి చిన్న అంగీ ఒకటి కుట్టి యేటేట
బలి అర్పించుటకు తన పెనిమిటితో కూడ వచ్చినప్పుడు దాని తెచ్చి వానికిచ్చుచు వచ్చెను. 20 – యెహోవా
సన్నిధిని మనవి చేసికొనగా నీకు దొరకిన యీ సంతానమునకు ప్రతిగా యెహోవా నీకు సంతానము నిచ్చునుగాక
అని ఏలీ ఎల్కానాను అతని భార్యను దీవించిన తరువాత వారు ఇంటికి వెళ్లిరి. 21 యెహోవా హన్నాను దర్శింపగా
ఆమె గర్భవతియై ముగ్గురు కుమాళ్లను ఇద్దరు కుమార్తెలను కనెను. అయితే బాలుడగు సమూయేలు యెహోవా
సన్నిధిని ఉండి యెదుగుచుండెను. 22 ఏలీ బహు వృద్ధుడాయెను. ఇశ్రాయేలీయులకు తన కుమారులు చేసిన
కార్యములన్నియు, వారు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము దగ్గరకు సేవ చేయుటకు వచ్చిన స్త్రీలతో
శయనించుటయను మాట చెవిని పడగా వారిని పిలిచి యిట్లనెను23 ఈ జనుల ముందర మీరు చేసిన
చెడ్డకార్యములు నాకు వినబడినవి. ఈలాటి కార్యములు మీరెందుకు చేయున్నారు?24 నా కుమారులారా,
యీలాగు చేయవద్దు, నాకు వినబడినది మంచిది కాదు, యెహోవ జనులను మీరు అతిక్రమింపచేయుచున్నారు
25 నరునికి నరుడు తప్పుచేసిన యెడల దేవుడు విమర్శచేయునుగాని యెవరైన యెహోవా విషయములో పాపము
చేసినయెడల వానికొరకు ఎవడు విజ్ఞాపనము చేయును? అనెను. అయితే యెహోవా వారిని చంపదలచి యుండెను
గనుక వారు తమ తండ్రియొక్క మొఱ్ఱను వినకపోయిరి. 26 బాలుడగు సమూయేలు ఇంకను ఎదుకుచు యెహోవా
దయయందును మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను. 27 అంతట దైవజనుడొకడు ఏలీయొద్దకు వచ్చి
యిట్లనెను – యెహోవా నిన్నుగూర్చి సెలవిచ్చినదేమనగా, నీ పితరుని యింటివారు ఐగుప్తుదేశమందు ఫరో
యింటిలో ఉండగా నేను వారికి ప్రత్యక్షమైతిని. 28 అతడు నా ముందర ఏఫోదును ధరించి నా బలిపీఠముమీద
అర్పణమును ధూపమును అర్పించుటకై నాకు యాజకుడగునట్లు ఇశ్రాయేలు గోత్రములలోనుండి నే నతని
ఏర్పరచుకొంటిని. ఇశ్రాయేలీయులు అర్పించిన హోమవస్తువు లన్నిటిని నీ పితరుని యింటివారికిచ్చితిని. 29 నా
నివాస స్థలమునకు నేను నిర్ణయించిన బలినైవేద్యములను మీరేల తృణీకరించుచున్నారు? మిమ్మును
క్రొవ్వబెట్టుకొనుటకై నా జనులగు ఇశ్రాయేలీయులు చేయు నైవేద్యములలో శ్రేష్ఠభాగములను పట్టుకొనుచు, నాకంటె
నీ కుమారులను నీవు గొప్ప చేయుచున్నావు. 30 నీ యింటివారును నీ పితరుని యింటివారును నాసన్నిధిని
యాజకత్వము జరిగించుదురని యెహోవా ఆజ్ఞ యిచ్చియున్నను ఇప్పుడు అది నా మనస్సునకు కేవలము
ప్రతికూలమాయెనని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. కావున యెహోవా వాక్కు ఏదనగా
– నన్ను ఘనపరచువారిని నేను ఘనపరచుదును. నన్ను తృణీకరించువారు తృణీకారమొందుదురు. 31 ఆలకించుము;
రాగల దినములలో నీ బలమును నీ పితరుని యింటి బలమును నేను తక్కువ చేతును. నీ యింట ముసలివాడు
ఒకడును లేకపోవును. 32 యెహోవా ఇశ్రాయేలీయులకు చేయదలచిన మేలు విషయములో నా నివాస స్థలమునకు
అపాయము కలుగగా నీవు చూతువు. ఎప్పటికిని నీ యింట ముసలివాడు ఉండడు. 33 నా బలిపీఠమునొద్ద
నెవడు ఉండకుండ నేనందరిని నశింపజేయక విడుచువాడును గనుక అది నీ కన్నులు క్షీణించుటకును నీవు దుః
ఖము చేత క్షయమగుటకును సాధనమగును; నీ సంతానపు వారందరు వయఃకాలమందు మరణమవుదురు. 34

నీ యిద్దరు కుమారులైన హొఫ్నీకిని ఫీనెహాసునకును సంభవించునని నేను చెప్పినదానికి నీకు సూచనగా నుండును. ఒక్క నాటియందే వారిద్దరు మరణమవుదురు. 35 తరువాత నమ్మకమైన ఒక యాజకుని నేను నియమింతును; అతడు నా యోచనను బట్టి నాకనుకూలముగా యాజకత్వము జరిగించును, అతనికి నేను నమ్మకమైన సంతానము పుట్టింతును, అతడు నా అభిషిక్తుని సన్నిధిని ఎప్పటికిని యాజకత్వము జరిగించును. 36 అయితే నీ యింటివారిలో శేషించినవారు ఒక వెండిరూకనైనను రొట్టెముక్కనైనను సంపాదించుకొనవలెనని అతని యొద్దకు వచ్చి దండకముపెట్టి – నేను రొట్టెముక్క తినునట్లుగా దయచేసి యాజకుల ఉద్యోగములలో ఒకదానియందు నన్ను ఉంచుమని అతని వేడుకొందురు.